# సనత్‌నగర్‌లో బీఆర్ఎస్‌దే.. హ్యాట్రిక్ పక్కా





ర్యాలీలో భాగంగా ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

- తలసాని శ్రీనివాస్ యాదవ్
- సనత్‌నగర్ నియోజకవర్గంలో ప్రచార చివరి ఘట్టంగా భారీ బైక్ ర్యాలీ
- వేలాదిగా పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు

బేగంపేట్ నవంబర్ 28: భారీ మెజార్టీతో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని సనత్‌నగర్ నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఆయన మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పద్మారావునగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి ఈ ర్యాలీని ప్రారంభించారు. ముషీరాబాద్, కృష్ణానగర్ కాలనీ, గాంధీనగర్ పోలీస్‌స్టేషన్, జబ్బార్ కాంప్లెక్స్, సిటీలైట్ హోటల్, మోండా మార్కెట్, మహంకాళి టెంపుల్, మినిస్టర్ రోడ్డు, రసూల్‌పుర జంక్షన్, పాటిగడ్డ, ప్రకాశ్‌నగర్, బేగంపేట్, గ్రీన్ పార్కు హోటల్, కనకదుర్గ దేవాలయం, సత్యం థియేటర్, ఎస్ఆర్ నగర్ కమ్యూనిటీ హాల్, బల్కంపేట్ టెంపుల్, ఫతేనగర్ బ్రిడ్జి సనత్‌నగర్ బస్టాప్, జెక్ కాలనీ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. సుమారు 5 కిలో మీటర్ల మేర పార్టీ శ్రేణులు బైక్‌లతో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మంత్రి తలసాని జీపు ఓపెన్ టాప్ ప్రచార రథంపై నిల్చొని ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధిలో వెనక బడిన సనత్‌నగర్ నియోజకవర్గాన్ని తొమ్మిదిన్నరేండ్ల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. అధ్వాహ్నంగా ఉన్న సీసీ రోడ్లను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరిచిన విషయాలను చెప్పారు.

# రైతు కుటుంబాలతో కాంగ్రెస్ చెలగాటం

- రైతు బంధుకు అడ్డు కాలు
- కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలి
- డిసెంబర్ మూడు తర్వాత 'బంధు'ను అడ్డుకోలేరు
- రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఓట్లు వేస్తే అభివృద్ధి ఆగం
- కష్టాలలో ఆదుకున్న వారిని ఆదరించండి
- మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి



రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి పటోళ్ల సబితారెడ్డి, చిత్రంలో తదితరులు

బడంగ్‌పేట, నవంబర్ 28: రైతు బంధ్ నిలిపి వేయాలని రైతు వ్యతిరేకిగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ దాసిరి నారాయణ రావు కాలనీ, కమలానెహ్రు కాలనీలో సోమవారం రాత్రి మంత్రి రోడ్ షో, సభ నిర్వహించారు. ఉగ్గు డోలు దరువులు, బోనాలు, కోలాటంతో మంత్రికి గులాబీ పువ్వులు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. మంత్రికి హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు బందును అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి గుణ పాఠం చెప్పాలని ఆమె ప్రజలకు పిలుపు నిచ్చారు. 2.5 కోట్ల రైతు కుటుంబాలతో కాంగ్రెస్ పార్టీ చెలగాటం ఆడుతుందన్నారు. తాత్కాలికంగా రైతు బందును అడ్డుకోగలిగిన కాంగ్రెస్ డిసెంబర్ 3తర్వాత ఏ శక్తి కూడ ఆపలేదన్నారు. వ్యవసాయాన్ని నిలబెట్టాలని రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ రైతు రైతు బంధు తీసుకొచ్చారన్నారు. కోటీ యాభై లక్షల ఎకరాలకు 11 విడతలుగా అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణలో వ్యవసాయం స్థిరపడి బలపడ్డదన్నారు. ఎన్నికల కోసం రైతులు వ్యవసాయం ఆపలేరన్నారు. మూడు గంటలు కరంటు చాలు అంటున్న కాంగ్రెస్‌కు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. ప్రజల సంక్షేమం పట్టని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు అడిగే హక్కులేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకపోతే సంక్షేమ పథకాలు బంధు చేస్తారన్నారు. అభివృద్ధి ఆగిపోతదన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16 వేల రైతు బంధు ఇస్తామన్నారు. రూ.400లకే గ్యాస్ ఇస్తామన్నారు. వికలాంగులకు ఆరు వేల పించన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వాని బలపర్చి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓట్లు వేయాలన్నారు. చివరి శ్వాస వరకు ప్రజల కోసం పనిచేస్తానన్నారు. మహేశ్వరంలో వేల కోట్లతో అభివృద్ధి చేశాను కనుకనే ప్రజలను ఓట్లు అడిగే హక్కు ఉందన్నారు. కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల బీరప్ప, నవీన్ గౌడ్, అనిల్ కుమార్, ధనలక్ష్మి రాజ్ కుమార్, సిద్దాల లావణ్య బీరప్ప, ధరం కార్ జ్యోతి కిషోర్, సిద్దాల పద్మ అంజయ్య, ముద్ద పవన్ కుమార్, పల్లె జంగయ్య గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, రవి నాయక్, విజయ లక్ష్మి, పల్లె పాండు గౌడ్ పాల్గొన్నారు.

**చివరి ఎక్కడికి అక్కడ భారీగా ర్యాలీలు**

మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా ఎన్నికల చివరి రోజు ఎక్కడికి అక్కడ బైక్ ర్యాలీలు నిర్వహించారు. మహేశ్వరం నియోజక వర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పి.సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అన్ని ప్రాంతాలలో సుడిగాలి పర్యటనలు చేశారు.

# అందుబాటులో ఉండే అభ్యర్థిని.. ఆశీర్వదించండి

**అన్ని కులాల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి**



మోహన్‌నగర్‌లో నిర్వహించిన అన్ని కులాల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, నవంబర్ 28: ప్రజలకు ఎల్లవేలలా అందుబాటులో ఉండే అభ్యర్థిని, సమాచారం ఇస్తే ఐదు నిమిషాల్లో మీ ముందుంటానని, ఆశీర్వదించి ఓటు వేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మోహన్‌నగర్‌లో మంగళవారం అన్ని కులాల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, బీఎన్‌రెడ్డినగర్‌లో కమ్మల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్‌తో ఆదరణ లేక ఇక్కడికి వచ్చి పోటీ చేస్తున్న నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తన ఇల్లు కూత వేటు దూరంలో ఉందని, కాంగ్రెస్ అభ్యర్థి ఇంటికి చేరేందుకు ఎంత దూరమో ఆలోచించాలన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఏ సమస్యలున్నాయో, ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో తనకు తెలుసునని, వాటిని పరిష్కరించే బాధ్యత తనదేనన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని గెలిపించుకుంటే ఇదే చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా కొత్తపేట డివిజన్‌లోని అన్ని కుల సంఘాల నాయకులు ముక్తకంఠంతో సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, యువజన నాయకుడు మన్సూరాబాద్ సాయికుమార్‌ల ఆధ్వర్యంలో జరుగగా, కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వర్ రావు, మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, వివిధ సంఘాల నాయకులు విజయ, తోట శ్రీనివాస్ యాదవ్, రామేశ్వర్ గౌడ్, అశోక్ బలిజ, కొమ్ము బాబు, ఎం.సత్యనారాయణ, తాళ్ల శ్రీశైలం గౌడ్, జవ్వాజి వెంకటేష్, రమేష్, నాలికల నర్సింహ, నర్సింగ్, తోట కృష్ణ యాదవ్, రాహుల్ యాదవ్, సురేష్ యాదవ్, శశిధర్ పటేల్, మృణాల్ పటేల్, సుధాకర్ ముదిరాజ్, కన్నయ్య ముదిరాజ్, రాములు రజక, రోహన్ సింగ్ ఠాకూర్, మోహిత్ సింగ్, రూపా సింగ్, కాట రాజ్ కుమార్ గౌడ్, కాట నర్సింగ్ గౌడ్‌తో పాటుగా పెద్ద ఎత్తున్న అన్ని కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**కమ్మల మద్దతడిగే అర్హత నాకే ఉంది..**

కమ్మవారిని ఓటు అడిగే వంద శాతం అర్హత తనకే ఉందని దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బీఎన్ రెడ్డినగర్ డివిజన్‌లో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనిల్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్మల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో పాటు ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ వనస్థలిపురంలో ల్యాండ్ మార్కుగా ఉన్న పనామా చౌరస్తాలో ఎన్టీఆర్ చౌరస్తాగా మార్చి చరిత్రలో నిలిచిపోయే విధంగా చేశామన్నారు. కార్యక్రమంలో కోవి కొండల్ రావు, సాంబయ్య, కొమ్మి హరిబాబు, జగన్మోహన్ రావుతో పాటు పెద్ద ఎత్తున కమ్మ సామాజికవర్గం ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ యూకే ఎన్నారైలు

# ఎల్బీనగర్‌లో ఎన్నారైల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే

**ఎన్నారై దూసరి అశోక్ గౌడ్**

చంపాపేట, నవంబర్ 28: యూకే ఎన్నారైల మద్దతు బీఆర్ఎస్ పార్టీకేనని బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు దూసరి అశోక్ గౌడ్ అన్నారు. ఈ విషయమై మంగళవారం బైరామల్‌గూడలో ఎన్నారైలు ఏర్పాటు చేసిన సమావేశంలో అశోక్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్ర విభజనకు ముందు తెలంగాణ ప్రాంతం ఎట్లా ఉండేదో, విభజన అనంతరం, గత రెండు పర్యాయాలు బీఆర్ఎస్ అధికారం చేపట్టి బీటలు వారిన బీడు భూములను పంట పొలాలుగా మార్చి అన్నదాత రైతన్నకు అండగా నిలిచిందన్నారు. అందుకే, తామంతా బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నామన్నారు. అంతే, కాకుండా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి వైపు తీసుకెళ్తూ.. భారత దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్న గొప్ప మేధావి అన్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చొరవతో ప్రభుత్వం నుంచి రూ.3,400 కోట్లు నిధులు రాబట్టుకొచ్చి అండర్ పాసులు, ఫ్లైవర్ల నిర్మాణంతో ఎల్బీనగర్‌ను అభివృద్ధిలో నిలిపింది వాస్తవమా కాదో, నియోజకవర్గ ప్రజలే ఒక్కసారి ఆలోచించాలన్నారు. అంతే కాకుండా ఎస్ఆర్‌డీపీ విభాగం నుంచి వందల కోట్లు వెచ్చించి నాలాల విస్తరణ, ముంపు ప్రాంతాల్లో ట్రంక్‌లైన్ల నిర్మాణాలు, సీసీ రోడ్లు, త్రాగునీటి ఎద్దడి అనేదే లేకుండా ఎల్బీనగర్‌ను అభివృద్ధిలో నిలిపిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డినే మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి అభివృద్ధిని ప్రతి ఒక్కరం స్వాగతించాలన్నారు. తామంతా రాష్ట్రాభివృద్ధిని చూసి తరించి బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవదలిచామన్నారు. ఎల్బీనగర్ అభివృద్ధి పట్ల, ఈ ప్రాంత ప్రజల పట్ల సుధీర్‌రెడ్డికి అపారమైన ప్రేమ ఉందన్నారు. నియోజకవర్గాన్ని ఇంకా సుందరవంతంగా తీర్చిదిద్దే సత్తా కూడా ఆ యనకే ఉందన్నారు. ఆయన తప్ప మరెవ్వరితో సాధ్యం కాదన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో సుధీర్‌రెడ్డిని గెలిపించి అభివృద్ధిని కోరుకోవాలని అశోక్ గౌడ్ సూచించారు.



మియాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, పార్టీ శ్రేణులతో ర్యాలీలో పాల్గొన్న విప్ అరెకపూడి గాంధీ

# ప్రచారానికే విరామం.. విజయోత్సవాలకు సిద్ధం కండి

- మూడున విజయం గులాబీ పార్టీదే: గాంధీ
- పార్టీ శ్రేణులతో డివిజన్‌లో బైక్ ర్యాలీ

మియాపూర్, నవంబరు 28: ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల ప్రచారానికి మాత్రమే విరామం ఇస్తున్నట్లు, మూడో తారీఖున హ్యాట్రిక్ విజయోత్సవాలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని శేరి లింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, విప్ అరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. పదేండ్ల తన పారదర్శక సేవల పట్ల ప్రజలలో విశేష ఆదరణ ఉన్నదని, సకల జనుల సంపూర్ణ మద్దతుతో విజయంతో మరో అయిదేండ్లు వారి సేవలో తరించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజైన మంగళవారం వివేకానందనగర్, హైదర్‌నగర్, మియాపూర్ డివిజన్ల కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు సహా ఆయా డివిజన్ల పార్టీ శ్రేణులతో పెద్ద ఎత్తున నిర్వహించిన ద్విచక్ర వాహన ర్యాలీలో విప్ అరెకపూడి గాంధీ మంగళవారం పాల్గొన్నారు. ఆయా డివిజన్లలో గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల తోడ్పాటుతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఎంతో పురోగతి దిశగా నడిపించానని, మౌలిక వసతులను విస్తృతంగా కల్పించామన్నారు. ఇంటింటి ఎన్నికల ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలు చూపిన ఆదరణను మరిచిపోనని, రాబోయే రోజులలో వారికి మరింత సేవ చేసుకుంటానన్నారు.